## నీలగిరి నిత్యపద్యం

మనసునందు నీవు మానుము నలకను
శాంతముగనునున్న సర్వశుభము
అనుగుజనులనెపుడు నలకను జూపుచు
వదులుకోకుమెపుడు వసుధనందు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక మరియు చైతన్యగళం ఛానెల్ లో పనిచేయుటకు మండల విలేఖర్లు, నియోజకవర్గ,జిల్లా ఇంచార్జీలు, క్రైమ్ రిపోర్టర్లు కావలెను.

**పూర్తి వివరాలకు**
తెలంగాణ - 9705770909,
ఆంధ్రప్రదేశ్ -9491163914
లను సంప్రదించగలరు.

సంచిక 48 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | ఆగస్టు 16, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


## నీటి హక్కుల విషయంలో
# రాజీపడేదే లేదు

- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..రైతుల కండ్లల్లో ఆనందం చూస్తాం
- విద్యాసూచీలో రాష్ట్రాన్ని 18వ స్థానానికి చేర్చాం
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్
- టీజీఐపాస్ ద్వారా 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గోల్కొండ కోటలో జాతీయ జెండావిష్కరణ

**హైదరాబాద్,ఆగస్టు 15 :** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ నీటి బొట్టునూ సాధించి తీరుతామన్నారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తామని వ్యాఖ్యానించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తమ 32 నెలల పరిపాలనలోసాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలు,

మిగతా2లో...



## దేశ భవిష్యత్ ప్రగతికి
# సరికొత్త దిశానిర్దేశం

- ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం
- ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం
- సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 15 :** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యు ఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమై న పునాదిగా మోడీ అభివర్ణించారు.

మిగతా2లో...

## భారత్ ప్రత్యేక గౌరవాన్ని
# సంపాదించుకుంది

- అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాలూ కలిసి పని చేస్తున్నాయి
- అంతర్జాతీయ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కృషి
- అంతర్జాతీయ స్వాతంత్ర్య వేడుకల వేళ రష్యా అధ్యక్షుడి ప్రశంసలు
- అంతర్జాతీయ ద్రౌపదీ ముర్ము, మోడీలకు పుతిన్ శుభాకాంక్షలు



2లో

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

**సిద్దిపేట, ఆగస్టు 15 :** సిద్దిపేట పట్టణంలోని వైశ్య కన్వెన్షన్ భవనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సిద్దిపేట జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లాంఛనంగా

మిగతా2లో...



## కేసీఆర్..సాగుపై
# చర్చకు సిద్ధమా?

- అసెంబ్లీలో చర్చిద్దాం రండీ..రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవం
- జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు : ముఖ్యమంత్రి
- సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



**మెదక్,ఆగస్టు 15 :** "తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్.. తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి సాగు చేశాడు. తాము రైతులకు మేలు చేస్తుంటే ఫామ్‌హౌస్‌లో పడుకుని మాపై విమర్శలు చేస్తున్నాడు. సంగారెడ్డి గడ్డ నుంచి సవాల్ చేస్తున్నా.. రైతులకు తాము చేసిన మేలేంటో... మీరు చేసిన అన్యాయం ఏంటో చర్చించేందుకు అసెంబ్లీకి రండీ" అని ముఖ్యమంత్రి

మిగతా2లో...

## కళ్యాణలక్ష్మి రద్దుకు
# కాంగ్రెస్ కుట్ర

- ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,ఆగస్టు 15 :** రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రతిపక్షాలు మాత్రమే చెప్పడం లేదనీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధే ప్రభుత్వ పెద్దలపై అవినీతిని బట్టబయలు చేసే పరిస్థితి వచ్చిందంటే

మిగతా2లో...




2లో

# నిరుద్యోగులకు తీపి కబురు

**హైదరాబాద్,ఆగస్టు 15 :** రాష్ట్రంలో నిరుద్యోగులకు శుభవార్త. వచ్చే వారం నుంచే వరుసగా కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సన్నాహాలు చేస్తోంది. కమిషన్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య

మిగతా2లో...

## చరిత్ర తెలుసుకుంటేనే ...
# భవిష్యత్ నిర్మాణం

- టీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత



**హైదరాబాద్,ఆగస్టు 15 :** చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన

మిగతా2లో...

## ప్రజల అవసరాలు గుర్తించి
# సంక్షేమ పాలన

- అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం,ఆగస్టు 15 :** తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను

మిగతా2లో...



# నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదు

(మొదటి పేజీ తరువాయి)

వాటి ఫలితాలను ఆయన సోదాహరణంగా ఏకరువు పెట్టారు. 2025-26లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,932 (దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికం)గా ఉండటాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలమని ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. వరి సాగు, విస్తీర్ణంలో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందంటూ హర్షం వ్యక్తం చేశారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు చెప్పారు. **విద్యాసూచీలో 18వ స్థానం** విద్యారంగంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలనిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో వందకుపైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణమే లక్ష్యమని చెప్పారు. వీటిలో ఇప్పటికే 105 స్కూళ్లను మంజూరు చేశామనీ, 84 బడులకు అనుమతులిచ్చామని వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామనీ, డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 212 శాతం పెంచామని గుర్తు చేశారు. దాదాపు 22 లక్షల మంది పిల్లలకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్టు వివరించారు. 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చామని చెప్పారు. **ఆ మాణిక్యాల కోసం సీఎం కప్** గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు గచ్చిబౌలిలో స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశామని అన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ను నిర్వహించినట్టు వివరించారు. త్వరలో తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -2026'ను నిర్వహించబోతున్నట్టు సీఎం ప్రకటించారు. యువతకు విద్యతో పాటు నైపుణ్య కోర్సుల్లో శిక్షణను అందిస్తూ ఉద్యోగవకాశాలను పెంచామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనీ, టీజీపీఎస్సీ ద్వారా 456, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 7,435 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. నోటిఫికేషన్లు ఇచ్చే బాధ్యత తమదనీ, చదువుకుని ఉద్యోగాలు దక్కించుకోవాల్సిన బాధ్యత యువతదని సూచించారు. ఇతర వ్యాపకాల వైపు మళ్లకుండా పరీక్షలకు సిద్ధపడాలని విద్యార్థులను కోరారు. **వెల్లువలా పెట్టుబడులు... ?** టీజీఐపాస్ ద్వారా ఇప్పటికే రూ.1.29 లక్షల పెట్టుబడులు సాధించామనీ, వీటితో 78 వేలకు పైగా ఉద్యోగవకాశాలు రాబోతున్నాయని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరినట్టు చెప్పారు. 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయనీ, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయని తెలిపారు. హైదరాబాద్ లో ఇప్పటికే 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఉన్నాయనీ, 2026లో కొత్తగా 40 సెంటర్లు వచ్చాయని తెలిపారు. దీంతో రాష్ట్రం పెట్టుబడులకు చిరునామాగా మారుతున్నదని సీఎం హర్షం వ్యక్తం చేశారు. **2034 నాటికి కోటి మంది మహిళలు కోటీశ్వరులు** 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు, ఆర్థిక సాయాల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలను అందించామన్నారు. వడ్డీ లేని రుణాల కింద రూ.1,900 కోట్ల రాయితీని విడుదల చేసినట్టు తెలిపారు. మహిళలను పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మార్చామన్నారు. **సామాజిక భద్రతకు పెద్దపీట** తమ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రెండో దశలో 2.50 లక్షల కొత్త ఇండ్ల మంజూరుతోపాటు క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా ఫించన్లకు మంజూరు హామీనిచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లును ఆమోదించామని, మొత్తం వ్యయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి 12.4 శాతం కేటాయించామని తెలిపారు.

# కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైకోర్టు తీర్పు మాటున కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ఏఐసీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మార్చిందని ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోడీ సైతం రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో లేదా రాజకీయ వేదికలపై అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గతంలో ఈడీ దాడులు నిర్వహించిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారో, విచారణ ఎక్కడికి చేరిందో ప్రజలకు స్పష్టత లేదన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.ఐదు లక్షలు లేదా రూ.ఆరు లక్షల సాయం పొందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది నిబంధనలు, షరతులు విధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే వస్తున్నాయని అన్నారు. సామాన్యుడి అవసరాలను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజా పాలన కాదన్నారు. **కుటుంబం కోసమే పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి** రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపదేపదే చెప్తున్నారనీ, ఆయన పనిచేస్తున్నది రాష్ట్రం కోసం కాదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుడికి భూములు, కాంట్రాక్టులు, నిధులు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎనుముల తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులకుభూములు ఎలా సమకూర్చాలి, వారికి ఎలా సంపద దోచిపెట్టాలి, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులకు ఎలా ప్రయోజనాలు కల్పించాలి అన్నదానిపైనే సీఎం దృష్టి ఉందన్నారు. ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, యువత హక్కులు వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, గతంలో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలనీ, అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, కుటుంబ ప్రయోజనాలకు పాలనను పరిమితం చేస్తే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు. **ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హైకోర్టు తీర్పు** కళ్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కల్యాణలక్ష్మి అంశంలో హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. లక్షలాది మంది ఆడబిడ్డల జీవితాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన ఆ పథకంపై స్పందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం లేకుండా పోయిందా?అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కల్యాణలక్ష్మి పథకాన్నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. **సంక్షేమ పథకాలకు మంగళం** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేస్తోందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కిట్‌ను రద్దు చేశారనీ, కల్యాణలక్ష్మిని నిర్వీర్యం చేస్తున్నారని, షాదీ ముబారక్‌ను పక్కన పెట్టారని, రైతు బీమాను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన కార్యక్రమంగా మారిందన్నారు. నల్సార్ విద్యార్థుల ఆత్మగౌరవ పోరాటానికి కేటీఆర్ మద్దతు ప్రకటించారు.

ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నించే హక్కును, ఆత్మగౌరవం కోసం నిలబడే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాకుండా, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్నవారి బాధ్యత అని అన్నారు.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్స్ట్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6జి సాంకేతికతను దేశంలోని మూలమూలలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు. ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత్ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

**న్యూఢిల్లీ, 15 :**భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా దేశాల మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు.భారత అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆండ్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# చరిత్ర తెలుసుకుంటేనే ...భవిష్యత్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్ని వీడాలని కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి చాలెంజ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన సభలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని హితవు పలికారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేల చొప్పున రూ.36 వేల కోట్లను70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారని, మనం సిద్దిపేట లో లాంఛనంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకుంటున్నామని అన్నారు. గతంలో కొత్తగా పెళ్లి అయిన రేషన్ కార్డులు వచ్చేవి కావని, ప్రజా పాలన ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ.. 365 రోజులు కొనసాగుతుందని రేషన్ కార్డులతో పాటు ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా తమకు రేషన్ కార్డు రాలేదని గత ఏడాది ప్రజా ప్రభుత్వం రాగానే తమకు రేషన్ కార్డు వచ్చిందని,రేషన్ కార్డు రాగానే ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పొందుతున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి ,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , పద్మశాలి ఫెడరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ,లైబ్రరీ చైర్మన్ ధరిపల్లి చంద్రం , ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,వివిధ గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిజిపిఎస్‌సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్ర సంగించారు. వచ్చే వారం నుంచి వరుస నోటిఫికేషన్లు జారీ చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు వెల్లడించారు. ఉద్యోగార్థుల భవిష్యత్తును దృ ష్టిలో ఉంచుకుని నియామక ప్రక్రియలోని ప్రతి ద శలోనూ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఛైర్మన్ సూచించా రు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్ వంటి ఆధునిక డిజిటల్ సాంకేతికతలను పరీక్షలు, ఫలితాల ప్రక్రియలో వినియోగించనున్నట్లు వెల్ల డించారు. నిరుద్యోగ యువత నమ్మకాన్ని నిలబెడుతూ ఉద్యోగాల భర్తీ చేపడతామని స్పష్టం చేశారు. కమిషన్ సభ్యులు డాక్టర్ అమీర్‌ఉల్లాఖాన్, రజనీ కుమారి, సి.చంద్రకాంత్ రెడ్డి, ప్రొ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్, కార్యదర్శి ఎం.హరితలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ఃూష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం.పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

RNI - TELTEL/2023/87644

# నీలగిరి - సాహితీ సంగమం -18

## పద్యము

కం.
పద్యమె ప్రాణము జిహ్వకు
పద్యమె నాచిత్తమందు ప్రాభవ
మలరన్
హృద్యముగా దీపించును
పద్యమ్మే పాడుకొనెద పరవశమతినై.

ఆ.వె.
తెలుగు పద్యమన్న తేనెల యూటయే
మదిని మధురసార్ద్రమధువు నింపు
తెలుగు భాషలోని వెలుగుల
దివ్వెయౌ
పద్యమన్న నేను పరవశింతు.

ఆ.వె.
పద్యమొకటి వ్రాయ భాగ్యమే
దక్కును
గణముయతులతోడ క్రమమౌను
ప్రాస ప్రాస యతులు శ్వాస
పద్యానికి
పద్యమొకటివినుము బాధలుడుగు.

కం
.హృదయములో మాధుర్యము
వదనములో కాంతినిండు
వాగ్ధరయగున్
సదనమె శాంతికి నెలవగు
వదలక పద్యమునునేర్చి వసుధను
మనుమా!

**అవధానిని గాయత్రీదేవి.**

## శివ చింతన

సీసం:
ఏమిచింతననీకు యేకాంబరేశ్వరా?
సాపాటు లేదని సణుగుటేల?
అన్నపూర్ణా దేవి యంక సీమన
యుండ
ఆకలి యని నీవు అలుగుటేల?
గంధ లేపనములు గంగాధరా నీకు
లేదని బాధేల? లేవవయ్య!
కాశీలో భస్మమ్ము రాశిగా నుండగా
రంది నీకేలనో రాక్షసాంత!

ఆ. వె:
గగన మందు తిరుగు గజచర్మ
ధారివి
పట్టు వస్త్రమేల? కట్టు గొనగ!
కాటుకేల నీకు కాటి కాపరి వీవు
కాయమే నలుపట కాలకంఠ!
**ఎర్రన, తుంగతుర్తి**

## చాటువులు

కం.
తత్తర పరుగున కన్నను
బిత్తర లేని నడకెపుడు బింకము
నుండున్
చిత్తము స్థిరమై యుండిన
మొత్తెడి వారెత్తు లన్ని ముక్తము గావే

కం.
ఓడిన గెలుచుట నేర్చుము
బేడిజము జరుగ పరాకు విడువగ
వలయున్
పాడుపడిన బాగగుటకు
వీడక నీవుద్యమింప విజయము నీదే

కం.
అహమున పలికెడి పలుకులె
యహరహము నిను పిఋదుకొని
యటమట పెట్టున్
ఇహమున నమ్రత జూపిన
సహి యందురు సకల జనులు
సంతస పడియున్

**సత్యనారాయణ బొలిశెట్టి,
హైదరాబాద్**

## శీర్షిక :చేయూత (కవిత )

పడుగు పేకను కలిపి వర్ణాల
నద్దుచూ
ప్రావీణ్యమును జూపు పనిమంతులే
వారు.
కలనేత వస్త్రాలు కమనీయముగా
తీర్చి
దేశఖ్యాతిని వారు దిశల
వెలయించారు.
వారసత్వపు కళను వైభవముగా
పెంచి
నిపుణులై నేటికిని నిలబెట్టుచున్నారు.
పేదరికమున క్రుంగి భీతితో
జీవించు
చేనేత కార్మికుల చింత
తొలిగేదెపుడు?
చేవకలిగిన వారు చేయూత
నీయండి!
నేతవస్త్రాలు ధరించి నిలపండి
బ్రతుకులను!
నేతపనివారికై నిష్ఠతో శ్రమియించి
పథకములు రచియించి బాసటగ
నిలవండి!//

**టి. వి. యెల్. గాయత్రి.
పూణే. మహారాష్ట్ర.**

## సమస్యాపూరణలు

శా!!
స్తన్యంబిచ్చియు నిన్నుపెంచి మురిసే సాక్షాత్తు నీతల్లినిన్
కన్యాదానము జేయునట్టి మనుజున్ కల్పద్రుమమ్మంచు నీ
వన్యోన్యంబుగ నెంచి సాక సతమున్నానందమౌ; లేనిచో
నన్యాయంబె జయించుచుండు భువిలో ,హత్యావిధుల్ ధర్మమౌ!!

చం.మా.
చదువగ విన్నమాటలను చక్కని జ్ఞాపకశక్తితోడుతన్
ముదమున వర్ణనాది బహు పూరణలన్నియు మేధయందునన్
పదిలము నింపి, పృచ్ఛకులు వహ్వా యనంగ జవాబులిచ్చె, యీ
చదువగరానివాడు తన జాడ్యతనయ్యె శతావధానిగన్!!

**తిప్పారపు లక్ష్మీనర్సయాచార్యులు
వెదిర**

## వేణుగోపాల శతకము

గోప వరమున వెలసెను కోటి
వరము/
లనిడ వేణు గోపాలుడై రమ్య
ముగను/
మురళి మోహన రూపము ముదము
గొల్ప/
గోద సహితముగ కృష్ణ కొలువు దీరె.

సంతు గోరిన వారికి సంతు నొసగి/
గాచు సంతాన గోపాల కరుణ తోడ/
మా కొలుపు నందు కొనుటకు
మహిన నెపుడు/
గోప వరమున వెలసెను గోప
వరుడు!

ధర్మ మార్గము నడచుచు కర్మలన్ని/
సలుపు చుండగ కలుగును సతము
జయము/
బ్రతుకు భారము కానీక భద్ర
మిడును/
గోప వరమున కొలువైన గోప
వరుడు!

**వసుమతీ జగన్నాథం.
హైదరాబాద్.**

## త్యాగాల వెలుగు మన భారతం

పాడిపంటలు గల మనదేశం
సిరులున్న ఈ పవిత్ర దేశం!
వీరుల నెత్తుటి త్యాగాల ఫలం,
మన గుండెల్లో ఎగిరే స్వేచ్ఛా
పతాకం.

ఎందరో యోధుల పోరాట ఫలితం
మనకు వచ్చెను స్వాతంత్ర్య
అరుణోదయం.

ఎర్రకోటపై మన మువ్వన్నెల జెండా,
ఎగురుతోంది గర్వంగా
ఆకాశమంతా!

సమరయోధులకు నమస్కరిద్దాం,
వారి ఆశయాలను కొనసాగిద్దాం!
దేశ భక్తిని గుండెల్లో నింపుకుందాం,
భారత గౌరవాన్ని విశ్వమంతా
చాటుదాం!

**గడ్డం అభిలాష్..
ఖానంపల్లి, పెద్దపల్లి జిల్లా.**

### ఆదివారం పత్రిక ప్రచురణార్థము:

దేశభక్తి!
గజల్:
త్యాగధర్మ శాంతి స్వేచ్ఛ ప్రతీకయై
నిలిచింది!
ఐకమత్య దేశభక్తి అంబరాన
మెరిసింది!
బంధించే పైనబడితె పులిపిల్లగ
ప్రతిపిల్లి!
నిరాయుధపు పోరాటం శత్రువుపై
గెలిచింది!
కాలుదూర సందుతో ఆక్రమించె
ఆకతాయి!
అహింసయే ఆయుధమై
స్వాతంత్ర్యము తెచ్చింది!
బానిస జాతిగ దేశం బ్రతుకనొప్ప
ననెబోసు!
అమరవీరుల రక్తమే తర్పణంగ
నిలిచింది!
ప్రజా భవితకై బంగరు బాటేసె
గాంధి, భగతు!
మువ్వన్నెల జెండాకడ కుసుమ
తలను వంచింది!

**కుసుమ ఉప్పలపాటి
హైదరాబాద్**

## మాయమైన మువ్వల సవ్వడి

పాదాలకు పట్టీలు ఒకప్పుడు
ఆడతనానికి అందమైన అలంకారం,
మువ్వల సవ్వడే ఇంటి నిండా
వినిపించే మధురమైన రాగం.
అడుగడుగునా ఆ పట్టీలు
పలికించేవి ఓ జ్ఞాపకం,
వాటి శబ్దంలో దాగుండేది ప్రేమ,
అనురాగం.
కాలం మారింది... పట్టీలకు విలువ
తగ్గిపోయింది,
కానీ ఆ సవ్వడి మాత్రం మనసులో
ఎక్కడో మిగిలిపోయింది.
వెండి పట్టీ కాదు అది... ఒకప్పటి
సంస్కృతికి గుర్తు,
ఒక అమ్మాయి అడుగులకు అందం
ఇచ్చిన మధురపు ముద్దు.
పట్టీలు పోయిన బాధ కాదు... ఆ
సవ్వడి మాయమైన బాధ,
ఆనాటి మువ్వల సవ్వడి... ఈనాటి
జ్ఞాపకాల్లోనే మిగిలింది.
**శివ, రుద్ర సముద్రం
నారాయణపేట జిల్లా**

### సండే - సాహిత్యం - నీలగిరి ఎక్స్ప్రెస్

ఆదివారం పత్రిక ప్రచురణ కొఱకు:
నిజాయితీ
పంచచామరము:
నిజాయితీని మించునట్టి నిండు
సంపదేదయా
ప్రజా పథంబులోన మేలు
పండబోదు పట్టినన్!
రజోగుణంబు రాదు చూడ రక్ష!
గాన నీతినే
భుజంబునందు మోసియున్న ముక్తి
యందు మానవా!
ఆట వెలది:
స్వార్థగుణమదేల జాణతనము నంగి
ముంగి మెలగి వెన్ను పోటు చేసి
పొందు గెలుపు! బ్రతుకు!
యందమైనదె యన్న!
వాని మార్చలేము! గ్లాని వాఱె!
నీతియును ధర్మముయు పాపభీతి!
యనకఖ్యాతి కొఱకు నడచు నరజాతి
చుప్పనాతి గుణమె యితరులకు
యీతి బాధపూత గల్లజేయును వేడి
వాత యగును.
**ఇరువంటి నాగ దుర్గా మాధురీ
దేవి శినాగినిరిభాగ్యనగరము**

### స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అడుగు ముందు కెవరు వేశారు
ఆకలి బాధల కోర్చారో
ఇల్లు వాకిలి మరిచారో
ఈశుని కొలువు జేశారో
ఉర్విని కాపాడగా తరలినారో
ఊయల లూపారో తల్లి భారతిని
బిడ్డగా
ఋతువుల ఆమని రాకకై ఎదురు
చూసారో
ఎవరు ముందు దారి చూపినారో
ఏకాత్మత గీతం పాడారో
ఐక్యం చేశారు భారతి బిడ్డలను
ఒదిగి దిగినారో దేశసేవకు
ఓర్పును చూపినారో ఎదుగుదలకు
ఔన్నత్యము చాటి జనావళికి
అందమైన అవనిని తీర్చి దిద్దినారో
అః భారతి నీకు అడుగడుగునా
వీరుల త్యాగ ఫలముల వందనం
అభివందనం

**శర్వాణి సత్యప్రసాద్ పాతూరి
“ మైత్రి పరిమళం**

## నమో

మోదీయె శంఖు చక్రము
మోదీయే పాంచజన్యము భరత
భువినిన్
మోదీయే మహతీ యా
మోదీయే రామ బాణము గదర
కృష్ణా!!

మోదియె పాశుపతాస్త్రము
మోదియె గంగాసుతుండు మూర్ఖుల
యెడలన్
మోదియె దండధరుండౌ
మోదియె వజ్రాయుధమ్ము మోహన
కృష్ణా!!

మోదీయే నా ప్రాణము
మోదీయే జీవనమ్ము ముమ్మాటికి
యా
మోదీయే లేకున్నను
మోదమ్మే లేదు భరత భూమిని
కృష్ణా!!

**గడ్డం కృష్ణారెడ్డి రేపాల
సూర్యాపేట!!**

## క్షుద్గీతి

తే.గీ.
కూడు కొంచెము తినకున్న కుక్షి
యందు
రాజు పేద యనకయుండి రగులు
మంట!
కూర్మితోడ నా మంటను
కుదుటపరచి
హాయి నొసగెడి మనుజుడే యాప్తు
డిలను..
తే.గీ.
ఆకలయ్యెడు వేళల నంబలైన
అమృతముగ తోచి నరునకు
హాయిగొలుపు!
కడుపు నిండిన వానికి కలుగు
సుఖము,
కూడు దొరకని మనుజుడు
కుమిలిపోవు!!!

తే.గీ.
ఆకలన్నది కడుపున కగ్ని కాగ,
కోటి విద్యలు కూటికే కొంతవరకు!
కూడు నొసగెడి చేతులే గుడుల
కంటెమిన్నయగునురా జగమున
మేటిగాను!!!

**మరింగంటి శ్రీనివాస్ హైదరాబాద్**

## “మలివయసు” పద్యములు

కం.:
వల వల యేడ్చు బుడుతలుగ
జల జల కన్నీరు రాల్చు
జవ్వనమందున్,
మలివయసున వ్యాకులత వ
దలుచుంద్రు బలకొను శక్తి దాల్చి
తెలివితో.

కం.:
నెపముగ నశక్యమనక న
డపుట మలివయసున మేలు టకటక
తగ్గన్,
రపముగ వణుకును పుట్టిం
చి పరుగిడు చెణుకులొసంగు చేవ
వరముగన్.

కం.:
మనుజుల జాగ్రత వయసున
ననువుగ మలివయసు లక్ష్యమౌచు
నడవడిన్,
తనిచనుచు ప్రాప్తమైనది
మనికిని భక్తి జతపడిన
మంగళకరమౌ.

**వేగరాజు సాయి వర ప్రసాద్,
హైదరాబాదు**

## ప్రాణం...

ప్రాణం
అమ్మానాన్నల దానం
భగవంతుని లీలా వినోదం
రాకపోకల విషయం రహస్యం
గుండె లోతుల లబ్ డబ్ సంగీతం
లయబద్ధంగాఅనుక్షణం
కొట్టుకోవడం
దైవం నిర్ణయానికి సంబంధించిన
అస్త్రం అనుకూల పవనాలు వీస్తుంటే
చాలు ఖచ్చితంగా పదిలం
గుండె దిటవు అలవాటు చేసుకుంటే
బెదురు లేకుండా సాగే పయనం
చిరునవ్వులు చిందిస్తూ పరిస్థితుల
దృష్ట్యా
అడుగులు వేసే ప్రయాణం
ప్రాణప్రదంగా కాపాడుకోవాలి
ప్రాణం
ప్రాణ ప్రయాణమే అతి పెద్ద
ఉత్సాహం

**శశిశేఖర్ అల్లంకి ఏలూరు**

## వామనావతారము

చం
వడుగు విశాల తేజసుడు ప్రాభవ మొప్పగ నుజ్వలంబుగా
వడిగ సురాళి కష్టముల వైదొలగన్ బలి చెంతకున్ వెసన్
న డిచెను దానమంద సిరి నాధుడు దాటె జలంబులన్నిటిన్
తడబడకున్ నమోఘముగ తాల్మిని జేరగ యజ్ఞ శాలకిన్
ఉ.
వామనుడా సభాస్థలిని పన్నుగ వీక్షణ జేసె యాగమున్
ప్రేమగ సామగానమును వీనుల విందుగ వించు నత్తరిన్
కోమల చేతి నాశిషము కూర్మినొసంగి వటుండు రేనికిన్
కామన కోరెనా వటువుకాంతిలుకన్నుల వెల్గులీనగన్
ఉ.
ఇమ్ముగ పూజలన్ జరిపి నిచ్చెవిధిన్ ధర దారపోయగన్
కమ్మెను విశ్వరూపుడయి కాంతుడు రెండవపాదమాన్పగా
యిమ్ము తృతీయ పాదతల మేది యనన్ బలి శీర్షమీయగా
సమ్మతితో వరంబులిడి శాశ్వత తానమొసంగె విష్ణువున్
మాతా గంగాభవాని శాంకరీ దేవి,
**చెన్నై.**

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ మండలంలో జాతీయ పతాక ఆవిష్కరణలు, దేశభక్తి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో సుజాత, కోర్టులో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భవిష్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధా రాథోడ్ పతాకావిష్కరణ చేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రెస్ క్లబ్‌లో జాతీయ పతాకాలు ఎగురవేశారు. విద్యార్థులు ప్రభాతభేరి నిర్వహించి జాతీయ నాయకుల వేషధారణలు, దేశభక్తి గీతాలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యాలయంలో జె లక్ష్మణ్ పతాకావిష్కరణ చేసి, అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దిలావర్పూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ చింతల మల్లేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో భూక్యా జాన్సన్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధనలో త్యాగాలను గుర్తుచేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ పతాకావిష్కరణ చేశారు. బీరవెల్లిలో పాఠశాలలు, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాలు ఎగురవేసి, విద్యార్థులు గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వేషధారణలతో దేశభక్తి పాటలు, నృత్యాలు ప్రదర్శించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని దేశభక్తిని చాటారు.

## శ్రావణ మాసంలో ఆంజనేయ స్వామికి విశేష పూజలు



**ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** శ్రావణ మాస శనివారం సందర్భంగా సత్తెనపల్లి గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకం అనంతరం విశేష అలంకరణ నిర్వహించారు. ఆలయ అర్చకులు నర్రా నితీష్ వైదిక పురోహితులు తెలిపారు, శ్రావణ మాసంలో ప్రతి సోమ, మంగళ, శనివారాల్లో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని, గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## ఘనంగా నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం వేడుకలు




**ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఖానాపూర్ పట్టణంలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొప్పరపు సత్యవతి, పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్, నాయకులు ప్రకాష్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీల్లో విజయం సాధించిన అడ్వకేట్ నరేంద్రనాథ్



**ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో చదరంగం విభాగంలో అడ్వకేట్ నరేంద్రనాథ్ ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతిని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భవిష్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్ మాట్లాడుతూ, న్యాయవాదులలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడంలో ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో బార్ గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఐదు వెంకటేష్, న్యాయవాదులు రాజశేఖర్ శర్మ, సిలివేరి వేణుగోపాల్, కడార్ల వెంకటేష్, రాపెల్లి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. చదరంగం పోటీల్లో విజయం సాధించిన అడ్వకేట్ నరేంద్రనాథ్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని ప్రారంభించిన భూక్యా జాన్సన్ నాయక్



**ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని యువ నాయకుడు చిట్యాల ఠాగూర్ ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం అభినందనీయమని, ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చిట్యాల ఠాగూర్ కుటుంబాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యానగర్ యూత్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** విద్యానగర్ యూత్ సంఘం కార్యవర్గాన్ని శనివారం ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా కొత్తపల్లి పవన్, ఉపాధ్యక్షులుగా ఎనుగందుల సాయి కిరణ్, సందుపట్ల శ్రావణ్, మడిగేలా అనిల్, వేల్పుల కమల్, ప్రధాన కార్యదర్శిగా దానిపెల్లి సుధాకర్, కోశాధికారిగా ఎనుగందుల మనోజ్, ప్రచార కార్యదర్శిగా రాగం గణేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు పరంకుషం శ్రీనివాస్ గణేష్, దుర్గామాత ఉత్సవాల ఖర్చులను వివరించారు. నూతనంగా ఎన్నికైన యువకులందరూ రానున్న గణేష్ నవరాత్రులు, దుర్గాదేవి నవరాత్రులను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించాలని సభ్యులు తీర్మానించారు. సభ్యులందరూ యువకులు ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లాలో పలు చోట్ల జాతీయ పతాకావిష్కరణలు, దేశభక్తి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య ఉమేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త అకడమిక్ బ్లాక్‌లు, హాస్టల్ విస్తరణ, స్పోర్ట్స్ గాలరీ, హెల్త్ సెంటర్, కొత్త పీజీ కోర్సుల ప్రారంభంపై వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, వైస్ ఛాన్సలర్ ఓఎస్‌డీ డాక్టర్ హరికాంత్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, భారత స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచానికి ఆదర్శమని, విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. కొత్తపల్లిలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల త్యాగాలను స్మరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో గుంజపడుగు హరిప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్యం అంటే ప్రతి వర్గానికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమేనని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మానకొండూరులో బీజేపీ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్‌లో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాలను స్మరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారతలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. నాటి నాయకుల దూరదృష్టితోనే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.

## ఎన్జీటీ కేసు తొలగించి గౌరవెల్లి రిజర్వాయర్‌ను నింపాలి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** గౌరవెల్లి రిజర్వాయర్‌పై ఉన్న ఎన్జీటీ కేసును తొలగించి నీళ్లు నింపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్జీటీ కేసును రద్దు చేయించలేకపోయారని అన్నారు. ప్రాజెక్టులో నీళ్లు నింపితే భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు పండుతాయని, బాధ్యతను మంత్రి తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించామని, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులే కేసులు వేయించి పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. పర్యావరణ అనుమతుల కేసులు కొట్టివేయ బడినప్పటికీ ప్రధాన అడ్డంకి అయిన ఎన్జీటీ కేసు అలాగే ఉందని, దీనిపై కాంగ్రెస్ నాయకుల అవగాహన లేకపోవడం హాస్యాస్పదమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక నాయకులు విఫలమవుతున్నారని, రహదారుల్లో బొమ్మలు పెట్టడం, పార్కులు కట్టడం ప్రజల కడుపులు నింపలేవని ఎద్దేవా చేశారు. మేడ్ మానేరు, దేవాదుల, కాకతీయ కాలువల ద్వారా నీటిని అందించడంతో పాటు గౌరవెల్లి రిజర్వాయర్‌ను నింపి హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు సాగు, తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి సామాజిక బాధ్యత చాటుకున్న యువత



**హుజూరాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్‌లో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ చొరవతో, స్పందన బ్లడ్ బ్యాంకు సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులు, ప్రసవ సమయంలో తల్లులు, తలసేమియా, క్యాన్సర్ బాధిత పిల్లలకు రక్తం అందించడమే ఈ శిబిరం ఉద్దేశమని తెలిపారు. రక్తదానం శరీరానికి హాని చేయదని, కొత్త రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారని, యువత సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన యువతీ యువకులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు యూత్ కాంగ్రెస్ తరఫున ప్రశంసా పత్రాలు, పండ్ల రసాలు, అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ సభ్యులు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ పతాకాలతో మార్మోగిన కరీంనగర్, హుస్నాబాద్



**కరీంనగర్/హుస్నాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో పలు చోట్ల జాతీయ పతాకావిష్కరణలు, దేశభక్తి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. హుస్నాబాద్‌లోని సిపిఐ భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ, ఎఐవైఎఫ్ నాయకులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కరీంనగర్ టీఎన్జీవో కమ్యూనిటీ హాల్‌లో టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్యం అమరవీరుల త్యాగాల ఫలితమని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవలో ముందుకు సాగడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హుస్నాబాద్‌లో ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా వేడుకలు జరిగాయి. జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కెర రాజు యాదవ్, సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. కరీంనగర్ హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్ రెడ్డి జెండా ఆవిష్కరించి, విద్యార్థులను దేశభక్తి, క్రమశిక్షణతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ వేడుకల్లో ప్రజలు, నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.

## స్వాతంత్ర్య వేడుకలో జాతీయ పతాకావిష్కరణ.. ఉత్తమ సేవలందించిన అధికారులకు సత్కారం



**పెద్దపల్లి, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా క్యాంపు కార్యాలయం, కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని, కొత్త పింఛన్లు, గృహజ్యోతి ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని వివరించారు. రైతు భరోసా, విద్యా, ఆరోగ్య రంగాల్లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 244 మంది ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నూగిల్ల మల్లయ్య జెండా ఆవిష్కరించి పట్టణ ప్రజలకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గోదావరిఖనిలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆటో జేఏసీ నాయకులు పాల్గొని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల నిరవధిక బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు, కరాటే ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించాలన్నారు. రాజని దేవి విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ అన్నయ్య జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**కరీంనగర్--జగిత్యాల, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో పలు చోట్ల జాతీయ పతాకావిష్కరణలు, సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.కరీంనగర్ లేబర్ అడ్డా వద్ద సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు నేటి పాలనలో ఫలించలేదని, విద్య, ఉద్యోగాలు, రైతు--కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు. కార్పొరేట్ దోపిడీ, మతోన్మాదానికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య ఉద్యమం అవసరమని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యాలయంలో కార్యదర్శి పంజాల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్యం అనంతరం పేదల జీవన స్థితి మారలేదని, సంక్షేమ పథకాలు అందరికీ చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు తప్పనిసరి అని పేర్కొన్నారు.మంకమ్మ తోట రాంనగర్‌లో ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.జగిత్యాలలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోగ శ్రావణి పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. దేశ సమైక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని 5వ వార్డులో నిత్య జనగణమన కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రతిరోజూ జాతీయ గీతం ఆలపించడం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించాలని సూచించారు.ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సంఘాలు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.

# ఘనంగా వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ రక్తదానం చేశారు. యూత్ కాంగ్రెస్ సభ్యులు 70 మంది రక్తదానం చేసి, ప్రణవ్‌ను సత్కరించారు. కమలాపూర్ బస్టాండ్‌లో జరిగిన వేడుకల్లో 500 మంది కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రణవ్ ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నారని, ఆయన రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దేవస్థానంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, రైతు--కూలీలకు చీరల పంపిణీ, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 150 మంది రక్తదానం చేశారు.ప్రణవ్ మాట్లాడుతూ ప్రజలు చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞుడనని, మరింత సేవ చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేస్తానని తెలిపారు.ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, జిల్లా ప్రతినిధులు, మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, మైనారిటీ, సేవాదళ్, సోషల్ మీడియా నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీ సేవకుడు, పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం





**కరీంనగర్ రూరల్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అడవి జంతువులు, వీధి జంతువుల సేవలో అంకితభావంతో పనిచేస్తున్న శ్రీ లక్ష్మి జంతు సంరక్షణ శాల వ్యవస్థాపకుడు, ప్రసిద్ధ స్నేక్ రెస్క్యూర్ సుమన్ కుమార్ పటేల్‌ను అటవీ శాఖ ఘనంగా సత్కరించింది. జిల్లా అటవీ అధికారి సత్యనారాయణ చేతుల మీదుగా సుమన్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. గత 15 సంవత్సరాలుగా ఆయన పాములు, నెమళ్లు, కోతులు, నక్కలు, పునుగు పిల్లి వంటి వన్యప్రాణులను సురక్షితంగా రక్షించి అటవీ శాఖకు అప్పగించడం, చికిత్స అందించడం వంటి సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 1000కిపైగా పాములను ప్రజలకు హాని కలగకుండా రక్షించడం ఆయన సేవలో ప్రత్యేకతగా నిలిచింది.సుమన్ మాట్లాడుతూ ప్రతి ప్రాణానికి విలువ ఉందని, అడవిని కాపాడితేనే మనం బ్రతుకుతామని, అందరూ వన్యప్రాణులను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన సేవలను జిల్లా అధికారులు, సామాజిక కార్యకర్తలు, జంతు ప్రేమికులు అభినందించారు. అదేవిధంగా ఆరవ డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

# ఖర్గే అవమానంపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం



**కరీంనగర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను అవమానించిన ఘటన దళిత సమాజాన్ని అవమానించినట్లేనని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మనువాద భావజాలంతో దళిత--బహుజన వర్గాలను అణచివేస్తున్నాయని ఆరోపించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాటాడుతూ ఖర్గే సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని, ఇది దళిత సమాజాన్ని అవమానించే చర్య అని పేర్కొన్నారు. బాధ్యులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఆరెపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎండి తాజ్, నిహాల్, గోపు మల్లారెడ్డి, కామ్ పెల్లి కీర్తికుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు అందుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అనుముల నిరంజన్ రెడ్డికి విశిష్టమైన పోలీస్ సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం ఇండియన్ పోలీస్ మెడల్‌ను ప్రకటించింది. ఈ అవార్డును స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. 1989లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన నిరంజన్ రెడ్డి, తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో ధైర్యసాహసాలతో పనిచేశారు. 1992లో మావోయిస్టుల కాల్పుల్లో గాయపడినా వెనుకడుగు వేయకుండా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సేవా పతకం, ఉత్తమ సేవా పతకంతో సత్కరించింది. తదుపరి సిరిసిల్లలో ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడడంలో కీలక పాత్ర పోషించారు. గొల్లపల్లి ఎస్‌ఐగా పనిచేసినప్పుడు బాలల దినోత్సవం, వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజా సేవలోనూ ముందున్నారు. 10 వేల మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు, ఉచిత మందులు, కళ్లద్దాలు అందించారు. మెట్పల్లిలో సీఐగా పనిచేసినప్పుడు డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్‌గా సైబర్ క్రైమ్ అవగాహన, డ్రగ్స్ నిర్మూలన, సీసీటీఎన్‌ఎస్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు 82 క్యాష్ రివార్డులు, 64 జీవీస్‌లు, 24 ప్రశంస పత్రాలు అందుకున్న నిరంజన్ రెడ్డి, తనతో కలిసి పనిచేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం, ఉన్నతాధికారుల గుర్తింపు వల్లే ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, విద్యార్థులకు స్కాలర్షిప్‌లు



**ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ మండలంలో పలు కార్యక్రమాలు జరిగాయి.కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం ద్వారా బీర్నంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్‌లు అందజేశారు. 6, 7వ తరగతి విద్యార్థులకు 3 వేల రూపాయలు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 5 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సాయి కృష్ణ, సర్పంచ్‌లు నవీన్ యాదవ్, రాధా శేఖర్, ఉప సర్పంచ్ రాకేష్, పంచాయతీ సెక్రటరీ దేవేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జి.ఎల్.వి. ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.అదే రోజు బాదం కుర్తి గ్రామపంచాయతీలో సర్పంచ్ రోహిత్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమాల్లో ప్రజలు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దేశభక్తిని చాటారు.

## ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు






**పెద్దపల్లి, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నారాయణ దాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం లక్షలాది మంది పోరాటం, వేలాది మంది అమరుల త్యాగఫలమని, స్వాతంత్ర్య దినోత్సవం కుల, మతాలకు అతీతంగా అం దరూ జరుపుకునే జాతీయ పండుగ అని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కృషిని, రా జ్యాంగ విశిష్టతను వివరించారు.జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకా ంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు చింతకింది చంద్రమౌళి, సభ్యులు వీరమల్ల విద్యాసాగర్ రావు, ముత్యాల కృష్ణమూర్తి, శ్రీరాముల సురేష్, ఈదునూరి జైపాల్, బోనాల నాగరాజు, కొలిపాక కృష్ణ, రావుల చంద్రమౌళి, ఉప్పు శ్రీనాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణతో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**హుస్నాబాద్/సిద్దిపేట, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎల్కతుర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసేవ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువతలో దేశభక్తి భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సిద్దిపేటలో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్య్రకమాల్లో టీజేఏ గౌరవ అధ్యక్షుడు ఎన్. సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు సొల్లేటి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు మహేందర్, సభ్యులు, విద్యార్థులు పాల్గొని దేశభక్తిని చాటారు.

# ఎస్‌ఎస్ ఆటో స్పేస్ మల్టీ బ్రాండ్ కార్ వర్క్‌షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**రేకుర్తి, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కరీంనగర్ నగరంలోని రేకుర్తి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్ ఆటో స్పేస్ మల్టీ బ్రాండ్ కార్ వర్క్‌షాప్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన వర్క్‌షాప్‌ను పరిశీలించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. మల్టీ బ్రాండ్ కార్లకు అవసరమైన సర్వీసింగ్, రిపేరింగ్ సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని సూచించారు.కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, వాహనదారులు పాల్గొన్నారు. రేకుర్తి ప్రాంతంలో మల్టీ బ్రాండ్ కార్ల సేవలు అందుబాటులోకి రావడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

# చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బొమ్మకల్ 6వ డివిజన్ జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ హామీ మేరకు ఎస్. ప్రసన్న (536) మరియు ఆర్. అభితేజ (517) తలా ?5000, ఈ. వరుణ్ సందేశ్ (512), ఈ. రాంచరణ్ (511) తలా ?2500 బహుమతులు అందుకున్నారు. అదనంగా కాంగ్రెస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు లయన్ మిడిదొడ్డి కపిల్ మాధవ 7 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ?1000 చొప్పున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, విద్యార్థులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
ఆదివారం, ఆగస్టు 16, 2026



# పర్యావరణ పరిరక్షణకు వినూత్న అడుగు డ్రై హెలీ కి అవార్డు






**హుస్నాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో హుస్నాబాద్ పురపాలక సంఘం రూపొందించిన డ్రై హెలీ శకటానికి ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, డ్రై వేస్ట్ సేకరణను ప్రోత్సహించడం, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ఈ గుర్తింపు దక్కింది. ఒక సాధారణ తోపుడు బండిని హెలికాప్టర్ ఆకారంలో రూపొందించి, దాని ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, జ్యూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ అవార్డును మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, సిబ్బంది స్వీకరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది అందరిని అభినందించారు. ఈ అవార్డు హుస్నాబాద్ పురపాలక సంఘం చేపడుతున్న పర్యావరణహిత, వినూత్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

# గ్రంథాలయ ఏర్పాటుకై స్థల పరిశీలన



**తిమ్మాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అలుగునూరులో గ్రంథాలయం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. పురపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థులు, యువత విజ్ఞానాన్ని పెంపొందించడానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. స్థలాన్ని త్వరగా ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.తదుపరి 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి చౌరస్తా, మానకొండూరులో జరుగుతున్న డ్రైనేజీ పనులను కూడా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో తాసిల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి, జీపీవో రేవంత్, కాంగ్రెస్ నాయకులు కంది పెద్ద అశోక్ రెడ్డి, చిన్న అశోక్ రెడ్డి, తొర్తి అరవింద్, అజహర్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షురాలిగా పిల్లి స్వప్న నియామకం




**హుస్నాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిల్లి స్వప్నను ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలిగా నియమించారు.సంస్థ జాతీయ అధ్యక్షులు మజీద్, జాతీయ చైర్మన్ సమక్షంలో ఆమెకు నియామక పత్రం అందజేశారు. మహిళల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరి ష్కారం, చట్టాలపై అవగాహన కల్పించడం, విద్యార్థులు--యువతలో దేశభక్తి భావాలను పెం పొందించే కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తానని స్వప్న తెలిపారు.జిల్లా, మం డ లా ల నాయకులు, సభ్యుల సహకారంతో సంస్థను మరింత బలోపేతం చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా శివకాంత్ పటేల్ నియామకం



**కరీంనగర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడిగా శివకాంత్ పటేల్, సెక్రటరీగా బట్టు వినోద్ పటేల్ ఎన్నికయ్యారు. సమాజ సేవ, మానవతా కార్యక్రమాల పట్ల అంకితభావంతో ఉన్నందుకు గుర్తింపుగా కరీంనగర్ జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వీరికి సన్మానం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, సంఘం ట్రస్టు సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు




**కరీంనగర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కమలాపూర్, హుజురాబాద్, కొత్తపల్లి ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణలు ఘనంగా జరిగాయి. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ జెండా ఆవిష్కరించారు. మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య, డైరెక్టర్లు, సిబ్బంది, హమాలీలు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, హనుమాన్ ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ మౌటం కుమారస్వామి కూడా జెండా ఆవిష్కరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు జెండా ఆవిష్కరించారు.కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (సీబీఎస్ఈ), రేకుర్తిలోని పారడైజ్ విద్యాసంస్థల్లో వేడుకలు జరిగాయి. విద్యాసంస్థల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి జెండా ఆవిష్కరించి, విద్యార్థులను దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో సందడి చేశారు.ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు



**కరీంనగర్/సుల్తానాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో పలు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సంఘాలు, రాజకీయ పార్టీలు ఘనంగా వేడుకలు నిర్వహించాయి.కరీంనగర్ సాలేహ్ నగర్‌లోని ట్రినిటీ స్కూల్ ఆఫ్ లెర్నింగ్‌లో జాతీయ పతాకావిష్కరణతో పాటు విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం, గ్రూప్ డ్యాన్స్ పోటీలు, పిరమిడ్ ప్రదర్శనలు జరిగాయి. అకాడమిక్ డైరెక్టర్ డా. దాసరి మమతా రెడ్డి, ప్రిన్సిపాల్ రత్నమాల బెహరా విద్యార్థులను దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. తిమ్మాపూర్ మండలం నేదునూర్ జడ్పీహెచ్ఎస్‌లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. సర్పంచ్ నీలం చంద్రారెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం బహుమతులు అందజేయగా, పూర్వ విద్యార్థి మేడిపల్లి జనార్ధన్ రెడ్డి పాఠశాలకు బడిగంట అందించారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. కోర్టు, ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయాల్లో అధి కారులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో వేడుకలు జరిగా యి.సుల్తానాబాద్ బీజేపీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి స్వాతంత్ర్యం త్యాగాల ఫలితమని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.జమ్మికుంటలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సభ్యులు దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్, ఇతర డివిజన్లలో కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లు, నాయకులు జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.

# అభివృద్ధి, సంక్షేమంతో ప్రజా పాలన మంత్రి అడ్లూరి



**కరీంనగర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాగా ముందుకు సాగుతోందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా జీరో విద్యుత్ బిల్లులు, రైతుభరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, మహిళా శక్తి, స్వయం సహాయక సంఘాలకు మద్దతు వంటి పథకాలు జిల్లాలో విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులు, విద్యా రంగంలో కొత్త పాఠశాలలు, నర్సింగ్ కళాశాల, అంగన్వాడీ కేంద్రాలు, వైద్య సేవలు, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ, రైతులకు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రజా పాలనలో పారదర్శకత, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, జిల్లాలో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం చేసి, ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జి. చంద్రశేఖర్



**కడప, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కడపలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి.సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల మన నిబద్ధతను పునరుద్ఘాటించే రోజు అని అన్నారు. ప్రజల ఐక్యతను దెబ్బతీయాలని చూసే శక్తులకు వ్యతిరేకంగా సంఘీభావాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, కమిటీ సభ్యులు, నగర కమిటీ నాయకులు, కేవీపీఎస్ ప్రతినిధులు, పెన్షన్స్ అసోసియేషన్ నాయకులు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



నందికొట్కూరు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం, గడివేముల మండలంలో పలు సంఘాలు, పార్టీలు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.కొణిదెలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలేని సమాజం కోసం మరో స్వాతంత్ర ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ కార్యాలయంలో పిక్కిలి వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించి, పేదవాడి జీవితంలో ఆకలి, రైతు అప్పులు, కూలీల ఉపాధి సమస్యలు కొనసాగుతున్న నేపథ్యంలో సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలంటే సమాన హక్కులు, సామాజిక న్యాయం అందాలని అన్నారు.టిడిపి శ్రేణులు ఎంపీ బైరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.గడివేముల మండలం బిలకలగూడూరులో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ బలహీన వర్గాల హక్కుల కోసం మరో పోరాటం అవసరమని నాయకులు పిలుపునిచ్చారు.అదే గ్రామంలోని స్పెషల్ స్కూల్లో ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని చాటారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు, నాయకులు, సంఘాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వంశీకృష్ణ



**మంచిర్యాల, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. ప్రజల అవ సరా లను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహణ



**సుల్తానాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత కోసం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యువత ఉత్సాహంగా పాల్గొనేలా క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు.క్రీడల ద్వారా స్నేహభావం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెం పొందుతుందని, భవిష్యత్తులోనూ మరిన్ని క్రీడా, సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొ న్నారు.ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



**సుల్తానాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఈ నెల 17న రూ.250 కోట్ల నిధులతో సుల్తానాబాద్ పరిసర గ్రామాలు, మండలాలను అనుసంధానం చేసే బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో పాటు రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ టి. రమేష్ పరిశీలించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మైదానంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సిబ్బందితో మైదానాన్ని చదును చేయించి, పరిసరాలను శుభ్రం చేయించారు. పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో రెండో వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్. రమేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన నార మనోహర్



**సుల్తానాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నార మనోహర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రం అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన అంకితభావానికి ఈ గుర్తింపు లభించింది.నార మనోహర్ అవార్డు అందుకోవడం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, సూపర్‌వైజర్ ప్రేమ్‌కుమార్, డైరెక్టర్లు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** మక్కల కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రత్యేక చొరవ చూపిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంను వావిలాల గ్రామ రైతులు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు.రైతులు పొన్నం తిరుపతి గౌడ్, రాచమల్ల శివ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, అంబేద్కర్ చిత్రపటం ఉన్న గడియారాన్ని బహుకరించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.రైతుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ ఇదే విధంగా కృషి చేస్తానని, మార్కెట్‌కు పంటలు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు కొనసాగిస్తానని స్వప్న సదానందం హామీ ఇచ్చారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త



**నందికొట్కూరు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కర్నూలు, నంద్యాల జిల్లాల్లో జరిగిన వివాహ వేడుకల్లో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి, రవీంద్రరెడ్డి, మద్దూరు మోహన్ రెడ్డి, మాండ్ర పురుషోత్తం రెడ్డి, నాగరాజు, తిమ్మారెడ్డి, ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.

RNI - TELTEL/2023/87644

# అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



పెద్దపల్లి, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తూ పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నదని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 2,46,157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నామని, 30 వేల కొత్త కార్డులు మంజూరు చేశామని వివరించారు. రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, అవసరం లేని వారు రేషన్ బియ్యం తీసుకోకుండా ఉండాలని సూచించారు.రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రూ.1,050 కోట్ల మేర చెల్లింపులు జరిగాయని, పెద్దపల్లి నియోజకవర్గంలోనే రూ.60 కోట్ల బోనస్ రైతులకు అందిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, ఇంకా అర్హులు మిగిలి ఉంటే మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డులు హోలోగ్రామ్, క్యూ ఆర్ కోడ్‌తో టి-రేషన్ యాప్‌కు అనుసంధానం చేయనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న 116 జంటలకు రూ.2.50 లక్షల చొప్పున ప్రోత్సాహక బాండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు, ఆర్డీవో గంగయ్య, పౌరసరఫరాల శాఖ అధికారులు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

## ఎల్వి పాఠశాలలో ఆకట్టుకున్న చిన్నారుల నాటికలు



ఖానాపూర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్వి లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటికల్లో మొబైల్ ఫోన్ వాడకం వల్ల కలిగే నష్టాలను కళ్ళకు కట్టినట్లు చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు భూమన్న యాదవ్ మాట్లాడుతూ మొబైల్ వాడకం జ్ఞాపకశక్తి, సృజనాత్మకతను దెబ్బతీస్తుందని, నరాల బలహీనత, కంటి సమ స్యలు తలెత్తుతాయని వివరించారు.పాఠశాల కేవలం చదువులకు మాత్రమే కాకుండా ఇలాంటి నాటికల ద్వారా సమాజంలో మార్పులు తీసుకురావడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# దేశ ప్రగతితో పాటు గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలి

**-తీదేడు గ్రామ ప్రజలకు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు .**
**- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి**
**- తీదేడు గ్రామ సర్పంచ్**



చింతపల్లి ఆగష్టు 15.(నీలగిరి ఎక్స్ ప్రెస్):దేశ ప్రగతితో పాటు గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు.అంగన్వాడీ, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆమె పాల్గొన్నారు.అనంతరం ఆమె... మాట్లాడుతూ దేశ ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆమె అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తీదేడు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య,ఆరోగ్య సదుపాయాలు అందించేందుకు గ్రామ పంచాయతీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్,సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు యాదవ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్,అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు,గ్రామ పంచాయతీ వర్కర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



అమ్రాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.మండల కాంగ్రెస్ నాయకులు జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిందని, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన యోధుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. యువత, విద్యార్థులు, మేధావులతో కలిసి 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ గీతంతో వేడుకలు ముగిశాయి.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ

**-పలు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే.**
**- ఎమ్మెల్యే బాలు నాయక్**



దేవరకొండ ఆగష్టు 15.(నీలగిరి ఎక్స్ ప్రెస్) :80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, చివరగా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో వచ్చినది కాదని, తరతరాలుగా సాగిన పోరాటాలు, త్యాగాలు, జైలు జీవితం, ప్రాణత్యాగాల ఫలితంగానే 1947 ఆగస్టు 15న దేశానికి స్వేచ్ఛ లభించిందని అన్నారు.1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నుంచి 1947 వరకు దాదాపు 90 ఏళ్లపాటు వివిధ దశల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయులు పోరాడారని తెలిపారు. 1857లో మంగళ్ పాండే, రాణి లక్ష్మీబాయి, బహదూర్ షా జఫర్, తాంతియా తోపేలి వంటి వీరులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటానికి ప్రతీకలుగా నిలిచారని గుర్తు చేశారు.తరవాత జాతీయోద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహాత్మా గాంధీ 1915లో భారత్‌కు తిరిగి వచ్చిన అనంతరం చంపారన్ సత్యాగ్రహం (1917), అహ్మదాబాద్ మిల్లు కార్మికుల పోరాటం (1918), రౌలట్ వ్యతిరేక సత్యాగ్రహం (1919), సహాయ నిరాకరణ ఉద్యమం (1920), ఉప్పు సత్యాగ్రహం--దండి యాత్ర (1930) వంటి ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు.
లోకమాన్య బాల గంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులు తమదైన మార్గాల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి బలాన్ని చేకూర్చారని అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి యువ విప్లవకారులు దేశం కోసం ప్రాణత్యాగం చేసి యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు.
1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మా గాంధీ “చేయండి లేదా చావండి” అనే పిలుపునిచ్చారు.ఈ ఉద్యమంలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 1942 నుంచి 1947 వరకు సాగిన చివరి ఐదేళ్ల ప్రజా ఉద్యమం బ్రిటిష్ పాలన ముగింపుకు కీలకంగా మారిందని అన్నారు.
మనకు లభించిన స్వాతంత్ర్యం వెనుక వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఉన్నాయి. వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాదు.. వారు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత” అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి”లి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల గుర్తింపు వేగవంతం చేయాలని డిమాండ్



అమ్రాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : ఉద్యమకారులను ఫ్రీడమ్ ఫైటర్లుగా గుర్తించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం కోరింది.హైదరాబాద్ విముక్తి ఉద్యమంలో వీరులు చేసిన త్యాగాలను గుర్తించి కేంద్రం 70 మందిని స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉద్యమకారుల సంక్షేమానికి పథకాలు అమలు చేశాయని సంఘం నాయకులు గుర్తుచేశారు. ఇటీవల హైకోర్టు ఆదేశాల మేరకు 9 మంది ఉద్యమకారులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కేకే కమిటీ కాలయాపన చేయకుండా మిగతా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అచ్చంపేటలో జెండా ఆవిష్కరణ అనంతరం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నల్లమల ప్రాంతానికి చెందిన ఉద్యమకారి కాట్రావత్ శ్రీనును సన్మానించారు. ఉద్యమకారులను గర్వంగా సత్కరించాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

## సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న పోలీసులు



నందికొట్కూరు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్సై వి. మణికంఠ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, సత్యమేవ జయతే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



నందికొట్కూరు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నందికొట్కూరు నియోజకవర్గ వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూరి హాజరై జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి వీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, వారి పోరాట ఫలితంగా మనకు స్వేచ్ఛ లభించిందని అన్నారు. నియోజకవర్గంలోని ఎమ్మార్వో, ఎక్స్ఛేంజ్, అగ్రికల్చర్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో కూడా జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యానికి విశ్రాంతి సదనం

**- వెంకటేశ్వరస్వామి గుట్టపై రూ.13 లక్షలతో నిర్మాణం.. శంకుస్థాపన చేసిన వజ్ఝా రామకృష్ణ శర్మ**



శ్రీనగర్: ఈసిటీలోని వెంకటేశ్వరస్వామి గుట్టకు వచ్చే భక్తుల సౌకర్యార్థం విశ్రాంతి సదనం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. మంఖాల్ గ్రామానికి చెందిన వజ్ఝా రామకృష్ణ శర్మ తన సొంత ఖర్చుతో సుమారు రూ.13 లక్షల వ్యయంతో ఈ సదనాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. గుట్టపై సుమారు 200 గజాల స్థలంలో నిర్మించనున్న విశ్రాంతి సదనానికి శనివారం శంకుస్థాపన చేశారు.వెంకటేశ్వరస్వామి దర్శనానికి నిత్యం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కొద్దిసేపు సేదతీరేందుకు అనువైన వసతి అవసరమవుతోంది. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రామకృష్ణ శర్మ సొంత నిధులతో విశ్రాంతి సదనం నిర్మించేందుకు ముందుకు రావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రంలో భక్తులకు ఉపయోగపడే నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.
భక్తుల సేవే లక్ష్యంగా చేపడుతున్న ఈ విశ్రాంతి సదనం భవిష్య త్తులో గుట్టకు వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సొంత ఖర్చుతో నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వజ్ఝా రామకృష్ణ శర్మను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ శర్మ, శ్రీనివాస్ గుప్తా, పూజారులు శేషం జగన్నాథాచారి, శేషం శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యానికి విశ్రాంతి సదనంవెంకటేశ్వరస్వామి గుట్టపై రూ.13 లక్షలతో నిర్మాణం.. శంకుస్థాపన చేసిన వజ్ఝా రామకృష్ణ శర్మతుక్కుగూడ, ఆగస్టు 15(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఈసిటీలోని వెంకటేశ్వరస్వామి గుట్టకు వచ్చే భక్తుల సౌకర్యార్థం విశ్రాంతి సదనం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. మంఖాల్ గ్రామానికి చెందిన వజ్ఝా రామకృష్ణ శర్మ తన సొంత ఖర్చుతో సుమారు రూ.13 లక్షల వ్యయంతో ఈ సదనాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. గుట్టపై సుమారు 200 గజాల స్థలంలో నిర్మించనున్న విశ్రాంతి సదనానికి శనివారం శంకుస్థాపన చేశారు.వెంకటేశ్వరస్వామి దర్శనానికి నిత్యం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కొద్దిసేపు సేదతీరేందుకు అనువైన వసతి అవస రమవుతోంది. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రామకృష్ణ శర్మ సొంత నిధులతో విశ్రాంతి సదనం నిర్మించేందుకు ముందుకు రావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రంలో భక్తులకు ఉపయోగపడే నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.భక్తుల సేవే లక్ష్యంగా చేపడుతున్న ఈ విశ్రాంతి సదనం భవిష్యత్తులో గుట్టకు వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సొంత ఖర్చుతో నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వజ్ఝా రామకృష్ణ శర్మను వారు అభినందించారు.ఈ కార్య క్రమంలో సుధాకర్ శర్మ, శ్రీనివాస్ గుప్తా, పూజారులు శేషం జగ

RNI - TELTEL/2023/87644
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



## ఉత్కృష్ట సేవా అవార్డు అందుకున్న సీఐ కిరణ్‌కుమార్ రెడ్డి



**గడివేముల, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి వేడుకల్లో పాణ్యం సీఐ వి. కిరణ్‌కుమార్‌రెడ్డికి ఉత్కృష్ట సేవా అవార్డు లభించింది. గడివేముల, పాణ్యం మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళా భద్రతా కార్యక్రమాలు, ప్రజలతో సత్సంబంధాల పెంపొందింపులో ఆయన చూపిన విశేష సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని, భవిష్యత్తులోనూ నేరరహిత సమాజం కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## యువతలో ఫిట్‌నెస్ పెంపొందించేందుకు ఓపెన్ జిమ్‌లు ప్రారంభం



**నందికొట్కూరు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** నందికొట్కూరు పట్టణంలో బైరెడ్డి అనూష ఆధ్వర్యంలో పోలీస్ క్వార్టర్స్, జమ్మి చెట్టు వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు లాలు, చాంద్ బాషా, విద్యార్థి యువజన నాయకులు భాను, నాగరాజు, టిడిపి నాయకులు డాక్టర్ కరీం, జనార్ధన్ గౌడ్, షాకీర్, జలాల్, సలాం, మాబాసా తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, యువతలో ఫిట్‌నెస్ అవగాహన పెంపొందించేందుకు ఈ జిమ్‌లు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## జడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పాములపాడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం బాణకచర్ల గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హెడ్మాస్టర్ మక్బూల్ భాష, యుగంధర్ జాతీయ జెండాను ఆ విష్కరి ంచి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు యుగంధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేశ్వరరావు, శేఖర్, కృష్ణారెడ్డి, నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు. దేశభక్తి స్ఫూర్తితో చిన్నారులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు విద్యార్థులకు బహుమతులు



**నందికొట్కూరు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను కళాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ వి.ఎన్. సత్యనారాయణ, డైరెక్టర్ ఎస్. రమేష్ రెడ్డి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉద్యోగులు మాత్రమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించాలని సూచించారు. కళాశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి టాపర్లను ప్రత్యేకంగా అభినందించి వారి కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సరళ దేవి, ప్రిన్సిపాల్ మన్సూర్ అహ్మద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బోడుప్పల్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బోడుప్పల్ సర్కిల్--10 పరిధిలోని 13వ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శ్రీమతి దాన గాళ్ల అనిత యాదగిరి విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ, "భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడిచాయి. ఈ స్వేచ్ఛ కోసం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలు అర్పించారు. వారి త్యాగ ఫలమే నేటి స్వతంత్ర భారతదేశం" అని పేర్కొన్నారు. వేడుకలలో భాగంగా డాక్టర్ రష్మిక ఆధ్వర్యంలోని దేవి డెంటల్ హాస్పిటల్ ఉచిత దంత వైద్య పరీక్షలను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గోపురాములు, నానాజీ, చిప్పల శ్రీధర్, అమరేందర్, గడ్డి రమేష్, నాగరాజ్, ఇదుల వెంకటేష్, డీ. సతీష్, షఫీరుద్దిన్, అజీజ్, నాగేంద్ర చౌదరితో పాటు రాజీవ్ నగర్ కాలనీ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## యాచారం పోస్ట్ ఆఫీస్ వద్ద ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యాచారం మండలంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఎస్‌పీఎం శశికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణను మొండి గౌరెల్లి బీపీఎం తాండ్ర జంగయ్య చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల పోస్ట్ ఆఫీస్ బీపీఎంలు -- నంది వనపర్తి బీపీఎం వెంకటేష్, మంతన్ గౌరెల్లి బీపీఎం సత్యనారాయణ, చౌదర్పల్లి బీపీఎం జంగారెడ్డి, నల్లవెల్లి బీపీఎం నవ్య, అలాగే తేజ, చందన, అత్తెన నరసింహ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. భక్తి, దేశభక్తి నినాదాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. స్థానిక ప్రజలు, విద్యార్థులు, అధికారులు కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## మేడిపల్లి గ్రామంలో స్వాతంత్ర్య వేడుకలు విద్యార్థులకు సన్మానం



**యాచారం, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నక్కర్త మేడిపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ మాట్లాడుతూ, "రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు.

ఎస్ఎస్సీ యాచారం మండలంలో రెండవ స్థానంలో నిలిచిన గోదాసు సుష్మాతో పాటు 550 పైగా మార్కులు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి రవీందర్ గుప్త నగదు బహుమతులు, మెమెంటోలు అందజేసి సన్మానించారు. హెచ్ఎం ఉదయశ్రీ సుష్మాకు ?10,116 నగదు బహుమతిని అందజేశార ు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ సంపత్, ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప మాట్లాడుతూ, "విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. చెట్లు నాటడం, ఇతరులకు సహాయం చేయడం వంటి మంచి అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలి" అని సూచించారు. పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్ గుప్త విద్యార్థులకు ప్రేరణనిస్తూ, "నేడు మీరు చేసే సంతకాలు భవిష్యత్తులో ఆటోగ్రాఫ్‌లుగా మారే స్థాయికి ఎదగాలి. ఒక రోజు ఈ పాఠశాలకు మీరు ముఖ్య అతిథులుగా రావాలి" అని ఆకాంక్షించారు. వేడుకల్లో మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి ఆలపల్లి నర్సింహ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

## ఎలిగేడు ఏఎస్సై శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రం



**ఎలిగేడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యు. శ్రీనివాస్ సేవలకు గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిష నరేట్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు. ఏఎస్సై శ్రీనివాస్ సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందు కోవడం పట్ల ఎస్సై మధుకర్తో పాటు పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారం



**ఎలిగేడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ, ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని, విద్యార్థులు ఈ ప్రోత్సాహాన్ని ఉపయోగించుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ట్రస్ట్ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదని, మా సహకారం వారికి మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ గంద్ర దేవేందర్‌రావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం జ్ఞానేశ్వర్, ట్రస్ట్ కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు కోర్టుకు నూతన భవనానికి అడుగులు

**- కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి కర్ణకుమార్**





**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టుకు నూతన భవనం ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్, స్పెషల్ ఫోక్సో ఏడీజే శ్రీనివాస్, ఫోర్త్ ఏడీజే జయరాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు న్యాయమూర్తుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టు నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్, జూనియర్ సివిల్ జడ్జి అరుణ్‌కుమార్, న్యాయవాదులతో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. నూతన భవనం ఏర్పాటుతో న్యాయవాదులు, కక్షిదారులకు మెరుగైన సౌకర్యాలు అందే అవకాశం ఉందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ, మల్లేపల్లి జగన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, కోర్టు సూపరింటెండెంట్ మురళీకృష్ణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి మధుగౌడ్, కోశాధికారి మల్లేష్, క్రీడా కార్యదర్శి సంతోష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచనతో వార్డు సభ్యురాలి చొరవ**



**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 3వ వార్డు సభ్యురాలు, కాంగ్రెస్ నాయకురాలు దారెడ్డి లక్ష్మీదేవి అంజన్‌రెడ్డి కంప్యూటర్‌ను బహూకరించారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కంప్యూటర్‌ను అందించినట్లు ఆమె తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, చిన్ననాటి నుంచే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్‌లో విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, దాతలు తమవంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని దారెడ్డి లక్ష్మీదేవి అంజన్‌రెడ్డి తెలిపారు. కంప్యూటర్‌ను బహూకరించిన వార్డు సభ్యురాలికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పడకల్ గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తలకొండపల్లి, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఉత్సాహభరితంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని యువజన సంఘాల కార్యాలయాలు, పాఠశాలల్లో కూడా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సహిస్తూ, 10వ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన వారికి నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా గ్రామ యువతలో పోటీ భావన, విద్యా ఉత్సాహం పెంపొందుతుందని ఆమె పేర్కొన్నారు. వేడుకల్లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, యువకులు పాల్గొని దేశభక్తి నినాదాలతో గ్రామాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

## తాండ్ర గ్రామంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



**కల్వకుర్తి, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కీర్తిశేషులు కేతమల్ల చిన్న హుస్సేన్ జ్ఞాపకార్థం నగదు బహుమతులు అందజేశారు. చిన్న హుస్సేన్ తన జీవితకాలంలో ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి సంవత్సరం పదవ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయాలని నిర్ణయించారు. ఈ విద్యా సంవత్సరంలో మొదటి స్థానంలో 548 మార్కులు సాధించిన జనిగల సాయికిరణ్కు ?3000, రెండవ స్థానంలో 538 మార్కులు సాధించిన ఏకుల జ్యోతికకు ?2000 నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న హుస్సేన్ భార్య వెంకటమ్మ, గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వా రా గ్రామంలో విద్యా ఉత్సాహం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఎండి జహంగీర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రాచూర్ గ్రామంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు




**వెల్దండ, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాసులు మరోసారి మంచి మనసు చాటుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించిన ఆయన, ఈ విద్యా సంవత్సరం 2025--26లో ఆ హామీని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా మండల టాపర్‌గా 548 మార్కులు సాధించిన మహమ్మద్ అనియాకు ?10,000, రెండవ స్థానంలో 538 మార్కులు సాధించిన కాత్యాయనకు ?5,000 నగదు బహుమతులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందజేశారు. సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదువుకొని ప్రతిసారి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణేష్, రామార్జున్, రమేష్, ప్రేమ్, కృష్ణయ్య, తాజుదిన్, పాషా, పాఠశాల సిబంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వెల్దండ, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి శ్రీరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ--మట్ట వెంకటయ్య గౌడ్, జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు భూపతిరెడ్డి, ఉపసర్పంచ్ శీను, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో కూడా సర్పంచ్ మట్ట యాదమ్మ, జిల్లా నాయకులు, వార్డు సభ్యులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

## ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యాచారం మండలంలోని మాత్మగాంధీ విగ్రహం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, "స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహానుభావుల ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మీడియా కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా, బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎలిగేడు తహసిల్దార్ యాకన్నకు ప్రశంసా పత్రం

**ఎలిగేడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన ఎలిగేడు మండల తహసిల్దార్ యాకన్నకు ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. తహసిల్దార్ యాకన్నకు ప్రశంసా పత్రం లభించడం పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆమనగల్లులో ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

**- పురవీధుల్లో ప్రభాతభేరి.. జాతీయ రహదారిపై భారీ ర్యాలీ**
**- జాతీయ పతాకావిష్కరణలతో మార్మోగిన ఆమనగల్లు..**
**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**









**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు పాఠశాలల విద్యార్థులు పురవీధుల గుండా జాతీయ గీతాలు ఆలపిస్తూ ప్రభాతభేరి నిర్వహించారు. శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ నాయకుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి అరుణ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫహీం ఖాద్రీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం, మార్కెట్ యార్డు కార్యాలయంలో చైర్మన్ యాట గీత నరసింహ, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పత్య నాయక్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ బాధ్య నాయక్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గంప వెంకటేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గాంధీజీ విగ్రహం వద్ద రామ్మోహన్, బీఆర్ఎస్ జెండా వద్ద మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్‌గౌడ్, అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం అధ్యక్షుడు లండన్ జంగయ్య, కాటన్ మిల్లులో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, నాయకులు, కార్యకర్తలు, అధి. కారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు ఉచితంగా ఈత, ఖర్జూర మొక్కలు

**- 17 వేల మొక్కలు అందుబాటులో.. సద్వినియోగం చేసుకోవాలన్న ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహన్**




**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గీత కార్మికులు, గౌడ కులస్తులు ఈత, ఖర్జూర వనాలను పెంచుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా మొక్కలను అందజేస్తున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహన్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల మండలాల్లోని గీత కార్మికులు, సొసైటీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఆమనగల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 9 వేల ఈత మొక్కలు, 8 వేల ఖర్జూర మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్న గీత కార్మికులు, సొసైటీలకు ఉచితంగా మొక్కలు అందజేస్తామని పేర్కొన్నారు. గీత కార్మికులతో పాటు ఈత, ఖర్జూర వనాలను పెంచేందుకు ఆసక్తి ఉన్న ఇతర రైతులు కూడా పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు సమర్పించి మొక్కలను పొందవచ్చని సీఐ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్దఎత్తున ఈత, ఖర్జూర వనాలను పెంచాలని ఆయన కోరారు. మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు గీత కార్మికులకు భవిష్యత్తులో జీవనోపాధికి మరింత తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. మొక్కలు పొందేందుకు ఆసక్తి ఉన్న వారు సంబంధిత ఎక్సైజ్ అధికారులను సంప్రదించాలని సీఐ బద్యానాథ్ చౌహన్ సూచించారు

# మల్లు రవికి కాంగ్రెస్ నేతల స్వాగతం

**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవికి శనివారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఎంపీ మల్లు రవిని ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు



పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, డీసీసీ కార్యదర్శి వసుప్పుల మానయ్య, రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి కానుగుల దశరథం, మాజీ ఎంపీపీ ధనుంజయ, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ నాయక్, కృష్ణ, శ్రీను నాయక్, శ్రీధర్, రాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకల్లో వివేక విద్యాభారతి విద్యార్థుల ప్రతిభ




**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమనగల్లు పట్టణానికి చెందిన వివేక విద్యాభారతి హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కవాతు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కవాతులో పాల్గొన్న విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కవాతు నిర్వహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం పట్ల పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ మహమూద్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**- జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ ముదిరాజ్**

**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష రించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధికి కమిటీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. దేశ ప్రగతిలో యువత, రైతులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ అంజయ్య గుప్తా వస్పుల శ్రీశైలం, జంగయ్య గౌడ్, యాదయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, అజీమ్, శ్యాంసుందర్ రెడ్డి, తాళ్ల రవీందర్, నరేష్ నాయక్, రమేష్ గౌడ్ మరియు మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, వ్యాపారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**చిలుకానగర్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శేఖర్ మాస ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శేఖర్ మాస జాతీయ జెండాను ఆవిష్కరించి, "స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి దిశగా యువత ముందుకు సాగాలి" అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, అనుముల వీర, కొండ్ర కనకరాజు, దేవి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే క శిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ, "వృద్ధులను గౌం వించడం, వారికి ప్రేమతో సేవలు అందించడం సమాజానికి నిజ మైన గౌరవం. వారు మన కుటుంబానికి, సమా జానికి అనుభవ సంపద" అని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ల వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంకటయ్యను శాలువాతో సత్కరించి, ఆయన చేస్తున్న సేవలను అభినందించారు.



# ఎలిగేడు మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఎలిగేడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**ఎలిగేడు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంఈవో నరేంద్రచారి, ఎస్సై మధుకర్, మండల వైద్యాధికారి నిస్సి క్రిస్టిన్ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ--ప్రైవేట్ పాఠశాలల్లో హెడ్‌మాస్టర్లు, వివిధ శాఖల అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో ప్రజలు, విద్యార్థులు, అధికారులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

# కోదండ రామాలయంలో శ్రావణ శనివారం సందర్భంగా భక్తుల సందడి



**ఎలిగేడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**ఎలిగేడు మండల కేంద్రంలోని కోదండ రామాలయం శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేశ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ ప్రధాన అర్చకులు గరిమెళ్ల వెంకటేశ్వర్లు, అర్చకులు సెగ్యామ దయాకర శర్మ పాల్గొన్నారు. ప్రసాద దాతలుగా తాటిపల్లి జ్యోతి--సతీష్ బాబు సేవలు అందించారు. భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దివ్య దర్శనం చేసుకొని, తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణం దేశభక్తి, ఆధ్యాత్మిక నినాదాలతో మార్మోగింది.

## సన్న వడ్ల బోనస్ కోసం రైతులు నమోదు చేసుకోవాలి



**ఎలిగేడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్లను సాగు చేసిన రైతులు బోనస్ పొందేందుకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉమాపతి సూచించారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో విత్తన డీలర్ల వద్ద నమోదు వివరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రైతులు విత్తన డీలర్ లేదా ఏఈవో వద్ద తమ సాగు చేసిన సన్న వడ్ల రకాల వివరాలను నమోదు చేసుకోవాలి. నమోదు చేయని రైతులు బోనస్‌కు అనర్హులు అవుతారు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సురేశ్, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**యాచారం, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**తక్కళ్లపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాత్మగాంధీ విగ్రహం వద్ద ప్రొద్దుటూరి సురేందర్ గుప్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ నరేందర్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి. వారి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. వేడుకల్లో ఉపసర్పంచ్ సువర్ణ, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యాపారంలోనే కాదు.. దేశభక్తిలోనూ ముందుంటామని చాటిన వీ వైశ్య హైదరాబాద్

## 80 మీటర్ల జాతీయ పతాకంతో వైభవంగా ఫ్లాగథాన్





**హైదరాబాద్, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతను చాటుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వీ వైశ్య హైదరాబాద్ ఆధ్వర్యంలో 80 మీటర్ల భారీ జాతీయ పతాకంతో ఫ్లాగథాన్‌ను ఘనంగా నిర్వహించారు. భారీ జాతీయ జెండాతో వీ వైశ్య సభ్యులు ఉత్సాహంగా కదం తొక్కడంతో నగరంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ఫ్లాగథాన్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**భారీ జాతీయ పతాకంతో కదం తొక్కిన సభ్యులు**

వీ వైశ్య తెలంగాణ నాయకులు డా. నిశాంక్, రాజేష్, శ్రీకాంత్, వెంకటరవి కుమార్, ప్రణీత్ కుమార్, మహేశ్వరమూర్తి తదితరులు, సభ్యులు పెద్ద సంఖ్యలో ఫ్లాగథాన్‌లో పాల్గొన్నారు. 80 మీటర్ల భారీ జాతీయ పతాకాన్ని చేతబూని ముందుకు సాగుతూ దేశభక్తి నినాదాలతో సందడి చేశారు. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా సాగిన ఫ్లాగథాన్ చూపరులను ఆకట్టుకుంది.స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాకుండా దేశం పట్ల ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసే సందర్భంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ సమైక్యత, సామాజిక సేవ, దేశాభివృద్ధి వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.వ్యాపార, వాణిజ్య రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్న వైశ్య సమాజం దేశభక్తి, సామాజిక సేవ, జాతీయ సమైక్యతలోనూ ముందుండాలనే సందేశాన్ని ఈ ఫ్లాగథాన్ ద్వారా చాటిచెప్పింది."వ్యాపారంలోనే కాదు.. దేశభక్తిలోనూ మా స్ఫూర్తి, మా భాగస్వామ్యం ఎంతో గొప్పది" అనే సందేశంతో నిర్వహించిన ఈ ఫ్లాగథాన్ నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ కార్యక్రమం దేశభక్తి, ఐక్యత, సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది.

# 'ఒకవేళ అలా జరుగకపోయి ఉంటే జమ్ముకశ్మీర్‌లో పీవోకే కలిసేది



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక హోదాను రద్దు చేయకపోవడం, రాష్ట్ర హోదాను కేంద్రం తొలగించకపోయి ఉంటే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రజలు జమ్ముకశ్మీర్‌లో విలీనం కావడానికి తిరుగుబాటు చేసేవారని అన్నారు. (శనివారం శ్రీనగర్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. 1947లో పాకిస్థాన్ నుంచి దండెత్తి వచ్చిన గిరిజన దుండగులకు వ్యతిరేకంగా పోరాడి, భారతదేశంలో భాగం కావాలని ఎంచుకున్న కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పీవోకేలోని ప్రస్తుత పరిస్థితులు సమర్థిస్తున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను కోరినందుకు పీవోకేలో డజన్ల కొద్దీ ప్రజలు మరణించారని, వందలాది గాయపడటం, జైలు పాలు కావడం తనను తీవ్రంగా బాధించిందని చెప్పారు.కాగా, 1947లో భారత సైన్యం కశ్మీర్‌కు రాకముందే, పాకిస్థాన్ దుండగులకు వ్యతిరేకంగా పోరాడి, తమ మాతృభూమిని కాపాడుకోవడానికి కశ్మీర్ ప్రజలకు నాయకత్వం వహించిన తన తాత, జమ్ముకశ్మీర్ మొదటి ప్రధానమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లాకు ఒమర్ అబ్దుల్లా నివాళులర్పించారు. ఇప్పుడు సరిహద్దు అవతల పరిస్థితిని చూసినప్పుడు, 'దాడి చేసేవారికి జాగ్రత్త, మేం కశ్మీరీలం సిద్ధంగా ఉన్నాం' అని మన పూర్వీకులు చెప్పింది నిజమేనని తనకు అర్థమవుతోందని తెలిపారు. 'పీవోకేలోని పరిస్థితిని చూసి నాకు చాలా బాధగా ఉంది. 2019లో జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదా, ప్రత్యేక హోదాను రద్దు చేయకపోయి ఉంటే, ఈ రోజు పీవోకే ప్రజలు జమ్ముకశ్మీర్‌లో తమ పునరేకీకరణ కోసం తిరుగుబాటు చేసేవారని నేను ఖచ్చితంగా చెప్పగలను' అని అన్నారు. ఎప్పటికైనా ఈ సీట్లు భర్తీ అవుతాయనే ఆశతో అసెంబ్లీలో అవతలి పక్షం కోసం ఆ సీట్లను ఖాళీగా ఉంచినట్లు స్పష్టం చేశారు.

## ఈనెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం



**ఆమనగల్లు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల 17న పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమనగల్లు మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి చూపు మందగించిన వారు శిబిరానికి హాజరయ్యే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలను వెంట తీసుకురావాలని సూచించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరంలో వైద్యుల సలహాలు, అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కంటి ఆరోగ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాషా కోరారు.

# ఎర్రకోటపై తొలిసారి 'వందేమాతరం' ఆలాపన

**న్యూ ఢిల్లీ :** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆగస్టు 15న ఎర్రకోట ప్రాంగణంలో జరిగిన 80వ స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో తొలిసారిగా 'వం దేమాతరం' గేయం ఆలపించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్ల సుదీర్ఘ వారసత్వాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్రకోట గోడలను పూలతో అందంగా అలంకరించగా మధ్యలో జాతీయ జెండా, దానికి ఇరువైపులా హిందీలో 'వందేమాతరం' అని రాసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశభక్తి ఉత్సాహం, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటపై 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నాయకత్వం వహించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అతిథులు, ప్రముఖులు హాజరైన సమయంలో ఆర్మీ బ్యాండ్ 'వందేమాతరం' బాణీని వాయించింది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ




జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. త్రివర్ణ పతాకానికి 'రాష్ట్రీయ సెల్యూట్' సమర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం భారత వైమానిక దళానికి చెందిన రెండు వీఐ-17 హెలికాప్టర్లు ఎర్రకోట వేదికపై పూల వర్షం కురిపించాయి. వీటిలో ఒక హెలికాప్టర్ జాతీయ జెండాను ప్రదర్శించగా, మరో హెలికాప్టర్ 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాతో కనిపించింది. ఆ దృశ్యాలు వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి ఎర్రకోట నుంచి తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 'వందేమాతరం' వినిపిం చడంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. "ఈ రోజు ప్రతి హృదయం వందేమాతరం లయతో కొట్టుకుంటోం ది. 'ఆజ్ ఘర్ త్రిరంగా హై, హర్ మన్ త్రిరంగా హై'. ఇది ఒక చారిత్రాత్మక రోజు. స్వాతంత్ర్యం తర్వాత ఎర్రకోట ప్రాంగణం నుంచి వందేమాతరం వినిపించడం ఇదే మొదటిసారి" అని అన్నారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.150 ఏళ్ల చరిత్ర'వందేమాతరం'కు 150 ఏళ్ల చరిత్ర ఉంది. ప్రముఖ రచయిత "బంకిం చంద్ర ఛటర్జీ" 1875లో ఈ గీతాన్ని రచించారు. తొలుత దీనిని స్వతంత్ర గేయంగా రూపొందించారు. 1875 నవంబర్ 7న 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో 'వందేమాతరం' తొలిసారిగా ప్రచురితమైంది. ఆ తర్వాత 1882లో ప్రచురితమైన 'ఆనందమఠం' నవలలో దీనిని చేర్చారు.

# స్వేచ్ఛ అంటే బహుమతి మాత్రమే కాదు

**న్యూ ఢిల్లీ :** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ అంటే స్వాతంత్ర్య సమరయో ధులు అందించిన కానుక మాత్రమే కాదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ప్రజలపై ఉందని పేర్కొన్నారు. సత్యం, అహింస మార్గంలో నడవడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం, త్రివర్ణ పతాకాన్ని గుండెల్లో నిలుపుకోవడం, ప్రజాస్వామ్యాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని రాహుల్ అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.దేశ ప్రజలు, ముఖ్యంగా యువత ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఐక్యంగా నిలబడుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు అందించిన స్వేచ్ఛను భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించాల్సిన బాధ్యత ప్రస్తుత తరంపై ఉందని ఆయన సందేశం స్పష్టం



చేసింది.ఎర్రకోట నుంచి అన్నింటికీ మోదీ క్రెడిట్ : ఖర్గేజాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు గుప్పించారు. ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రతి అంశానికీ తన తన ప్రభుత్వమే కారణమన్నట్లుగా క్రెడిట్ తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఇప్పటి వరకు జరిగి అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్రను విస్మరించలేమని అన్నారు. ఇక ఆహార హక్కు, విద్యా హక్కు, ఉపాధి హక్కు (ఎంఎన్ఆర్ ఈజీఏ) వంటి హక్కుల ఆధారిత చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు. ఈ విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ పార్ల మెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పేదలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు అందించేందుకు అప్పటి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అలాంటి ఒక్క హక్కును కూడా ప్రజలకు ఇవ్వలేదని విమర్శిం చారు. ఎవరు ఏ చట్టం ఎప్పుడు తీసుకొచ్చారో చరిత్రలో స్పష్టంగా నమోదై ఉందని, అందుకే క్రెడిట్ ఎవరిదో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు.స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదు: ఖర్గేఅంతకుముందు ఎక్స్? వేదికగా దేశ ప్రజలకు ఖర్గే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అసంఖ్యాక సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. వారి ధైర్యం, త్యాగం, దేశంపై ఉన్న అచంచల విశ్వాసం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. భారత్ ఎంతో దూరం ప్రయాణించినప్పటికీ, దేశం ముందున్న అనేక ఆకాంక్షలు ఇంకా నెరవేరాల్సి ఉందని ఖర్గే అన్నారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని వ్యాఖ్యానించారు. దేశ రాజ్యాంగం ప్రతి భారతీయుడికి కల్పించిన సమానత్వం, గౌరవం, న్యాయం, భయంలేకుండా మాట్లాడే స్వేచ్ఛ నిజమైన స్వాతంత్ర్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఇవే ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులని, పౌరుల హక్కులకు రక్షణ కవచాలని తెలిపారు.

## నలుగురు మృతి.. ఐదుగురు జవాన్లు గల్లంతు



**అరుణాచల్‌ప్రదేశ్ :** రాష్ట్రంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షాలు కురిశాయి. దీనివల్ల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. వేర్వేరుగా జరిగిన ఈ ఘటనల్లో నలుగురు చనిపోగా, ఐదుగురు సైనికులు గల్లంతయ్యారు. ఆ రాష్ట్రంలోని అప్పర్‌సుబన్‌సిరి జిల్లాలోని కియోజరింగ్–బయాచింగ్ రోడ్డు మలుపు ప్రాంతం, దిబంగ్ లోయ జిల్లాలో ఈ ఘటనలు జరిగాయి.దిబంగ్ లోయలో..ఈ లోయ (భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి. ఈ జిల్లాలోని పసుపానీ ఆర్మీ క్యాంపులోని రెండు షెల్టర్లు కొట్టుకుపోయాయి. ఐదో గ్రెనేడియర్‌కు చెందిన ఏడుగురు జవాన్లు కొట్టుకుపోయారు. ఇద్దరిని రక్షించగా, ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైనవారిని హవల్దార్ ఉపేందర్, ఆర్మీ సిబ్బంది కుందన్, వినోద్, ఆదిత్య, సముంద గా గుర్తించారు. ఐదో గ్రెనేడియర్, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ () 58వ బెటాలియన్, జనరల్ రిజర్వ్ ఇంజినీర్ ఫోర్స్‌కు చెందిన , అరుణాచల్‌ప్రదేశ్ పోలీసులు, వలంటీర్లు సహాయక చర్యలు చేపట్టారు.అప్పర్‌సుబన్‌సిరిలో..అప్పర్‌సుబన్‌సిరి ప్రాంతంలో విరిగిపడిన కొండచరియల (ఖుఅసంశ్రీఅసవ) శిథిలాల కింద పలువురు కూరుకుపోయారు. టాడు బాకి, తాజి రాయ్, మర్కోష్ బసుమతారి, బాబుల్ అలీ మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. నాచో పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. దపోరిజోకు చెందిన అగ్నిమాపక, ఎమర్జెన్సీ బృందాలు, బృందం సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ (ాణవీణ) విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆగస్టు నెల ప్రారంభంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 10 మందికి పైగా మరణించారు. అంతేకాకుండా 235 రోడ్లు, 40 వంతెనలు, 75 కల్వర్టులు, 373 వాటర్ సప్లయ్ సిస్టమ్స్, 161 విద్యుత్ లైన్లు, 823 విద్యుత్ స్తంభాలు, 66 సాగునీటి ప్రాజెక్టులు, 122 ప్రభుత్వ భవనాలు, 41 స్కూళ్లు, 12 జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయని నివేదిక వెల్లడించింది.

# తెరుచుకోనున్న శబరిమల అయ్యప్ప ఆలయం



**కేరళ :** కేరళ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని అధికారులు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (), కేఎస్ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు.ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఈడీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21న రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# మహిళా రిజర్వేషన్లపై మోదీది ద్వంద్వవైఖరి- ఆయన మాటల్లో నిజాయితీ లేదు

**న్యూ ఢిల్లీ :** స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో మహిళా రిజర్వేషన్ల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. మోదీ మాటల్లో కపటత్వం ఉందంటూ కాంగ్రెస్ సీనియర్? నేత జైరాం రమేశ్? ఆరోపించారు. ఎక్స్ వేదికగా ఆయన మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' (మహిళా రిజర్వేషన్ల బిల్లు) 2023 సెప్టెంబర్?లోనే పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికీ, బీజేపీ ప్రభుత్వ ద్వంద్వ విధానాల వల్ల అది 2024 ఎన్నికల నుంచే అమలులోకి రాకుండా పోయిందని ఆరోపించారు. ఈ చట్టానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను 2026 ఏప్రిల్ 16న రాత్రి వేళ అత్యంత హడావుడిగా విడుదల చేశారని



వ్యాఖ్యానించారు. అయితే, ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాల పరిధిలోనే, 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలనేది కాంగ్రెస్ నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. తమ పార్టీ వైఖరిలో ఎటువంటి మార్పులేదని తేల్చి చెప్పారు."స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని చేసిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్ల విషయంలో అసత్యమైన వాదన ఉంది. 2023 సెప్టెంబర్?లో పార్లమెంటు 'నారీ శక్తి వందన్ అధినియం'ను ఏకగ్రీవంగా ఆమోదించిందన్న విషయం ఆయనకు తెలిసి ఉండాలి. కానీ మోదీ ప్రభుత్వ ద్వంద్వ ప్రమాణాలు, కపట వైఖరి కారణంగా, 2024 ఎన్నికల వరకు దీనిని అమలు చేయలేకపోయారు. 1993లో ఆమోదించిన 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా మహిళా రిజర్వేషన్ల అంశం రాజ్యాంగంలో చేర్చారు. దీనిని సాకారం చేయడంలో రాజీవ్ గాంధీ దూరదృష్టి, దృఢ సంకల్పం ఉన్నాయని ప్రధానమంత్రి గుర్తుంచుకోవాలి."